# చెల్పూర్‌ను రూ. 7 కోట్లతో అభివృద్ధి చేశా

- మానాన్న పుట్టిన ఊరు రుణం తీర్చుకున్నా
- పాలివాళ్లు నాకు వెన్నుపోటు పొడిచారు
- లీడర్ పార్టీ మారితే క్యాడర్ మారదు
- మీ ఊరిబిడ్డగా మరోసారి ఆశీర్వదించండి.. మరింత అభివృద్ధి చేస్తా
- బీఆర్‌ఎస్ అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి


మాట్లాడుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి

గణపురం, నవంబర్ 7 : మండలంలోని చెల్పూర్ గ్రామాన్ని రూ. 7 కోట్లతో అభివృద్ధి చేశానని బీఆర్‌ఎస్ భూపాలపల్లి అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. స్థానిక సర్పంచ్ నడిపెల్లి మధుసూదన్‌రావు, ఎంపీటీసీ చెన్నూరి రమాదేవీ మధుకర్ ఆధ్వర్యంలో మంగళవారం చెల్పూర్‌లో ప్రజా ఆశీర్వాద సభ నిర్వహించారు. దీనికి గండ్ర వెంకటరమణారెడ్డితో పాటు బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి హాజరై ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరిస్తూ కారుగుర్తుకు ఓటువేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా చెల్పూర్ గ్రామ మహిళలు కోలాటాలు, డప్పుచప్పుళ్లు, మంగళహారతులతో ఘన స్వాగతం పలికారు. అనంతరం గండ్ర మాట్లాడుతూ తన తండ్రి పుట్టిన చెల్పూర్ గ్రామాన్ని అభివృద్ధి చేసి రుణం తీర్చుకున్నానన్నారు. అయినప్పటికీ తమ పాలివాళ్లు కదనరంగంలో తనను వదిలి ఇతర పార్టీలోకి వెళ్లారన్నారు. పాము, పాలి పగలు మహాభారతంలోనే ఉన్నాయన్నారు. లీడర్లు పోయినంత మాత్రాన క్యాడర్ పోదని, చెల్పూర్‌లో తనకు ప్రజా బలం ఉందన్నారు. కట్టప్పలు ఎంతమంది పార్టీ మారినా చివరికి ప్రజల ఆశీర్వాదమే తనను మరోసారి ఎమ్మెల్యేగా గెలిపిస్తుందన్నారు. భూపాలపల్లిలో గులాబీ జెండాను ఎగురవేస్తానన్నారు. రాష్ట్రంలో కేసీఆర్ సంక్షేమ పాలనకు ప్రజలు పట్టం కడుతున్నారని, తనను స్థానిక శాసనసభ్యుడిగా, చెల్పూర్ గ్రామ బిడ్డగా ఆశీర్వదించి ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఎన్నికలు వచ్చిన ప్రతిసారీ దొంగ మాటలు మాట్లాడుతూ తనపై కొంతమంది దుష్ప్రచారం చేస్తున్నారని, దమ్ముంటే నిరూపించాలన్నారు. నోటికొచ్చినట్లు మాట్లాడుతూ తనపై విష ప్రచారం చేస్తే ప్రజలు చిత్తుగా ఓడిస్తారన్నారు. చెల్పూర్ గ్రామ ప్రజలు తాను చేసిన అభివృద్ధిని చూసి కారు గుర్తుకు ఓటువేయాలని గండ్ర వెంకటరమణారెడ్డి కోరారు.

**బీఆర్‌ఎస్‌ను ఆశీర్వదించండి**

**- జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి**

పదేండ్లలో జరిగిన అభివృద్ధి మరింత ముందుకు సాగాలంటే బీఆర్‌ఎస్ అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడిని భారీ మెజార్టీతో గెలిపించాలని పార్టీ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి అన్నారు. కొంతమంది నాయకులు ఎమ్మెల్యేపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని, తమకు ప్రజాబలం ఉందని, వారే బీఆర్‌ఎస్‌ను గెలిపిస్తారని గండ్ర జ్యోతి అన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు మోతె కరుణాకర్ రెడ్డి, భూపాలపల్లి ఏఎంసీ చైర్మన్ పోలుసాని లక్ష్మీనరసింహారావు, కేశవరావు, దేవేందర్ గౌడ్, శశిరేఖా రాంచంద్రారెడ్డి, కుమార స్వామి, అరుణా తిరుపతిరావు, శివశంకర్ గౌడ్, మేకల రజిత, రజియా, అశోక్, రమేశ్, రాజు, శ్రీనివాస్‌రావు, రవీందర్, శంకర్, మల్లికార్జున్, తిరుపతి, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.


ప్రచారం చేస్తున్న బుర్ర రమేశ్‌గౌడ్


టేకుమట్ల: ప్రచారంలో బీఆర్‌ఎస్ నాయకులు


చిట్యాల : చైన్‌పాకలో జడ్పీటీసీ ప్రచారం

# సానుభూతి కాదు.. అభివృద్ధిని చూడండి

- గండ్రను భారీ మెజార్టీతో గెలిపించండి
- జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రమేశ్
- ఊరూరా ఉత్సాహంగా ప్రచారం

జయశంకర్ భూపాలపల్లి, నవంబర్ 7 (నమస్తే తెలంగాణ) : అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు చూడాల్సింది సానుభూతిని కాదని, అభివృద్ధిని అని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేశ్‌గౌడ్ అన్నారు. మంగళవారం ఆయన భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని రెండో వార్డులో కౌన్సిలర్ ఆకుదారి మమతతో కలిసి ప్రచారం నిర్వహించారు. గడప గడపకూ తిరుగుతూ వార్డులో జరిగిన అభివృద్ధిని వివరిస్తూ ఓట్లను అభ్యర్తించారు. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డిని మరోసారి గెలిపిస్తే అభివృద్ధి మరింత ముందుకు పోతుందన్నారు. కాంగ్రెస్‌కు ఓటు వేస్తే అభివృద్ధి ఆగిపోతుందన్నారు. బీఆర్‌ఎస్ హయాంలో భూపాలపల్లి పట్టణాన్ని గండ్ర వెంకటరమణారెడ్డి ఊహించని రీతిలో అభివృద్ధి చేశారన్నారు. కార్యక్రమంలో అర్బన్ యూత్ అధ్యక్షుడు బుర్ర రాజుగౌడ్, జిల్లా నాయకులు ఆకుదారి రాయమల్లు, కోల రాయమల్లు, కాసగాని సమ్మయ్య, మాచర్ల నర్సయ్య, చిదురాల మల్లయ్య, చిన్నాల ప్రవీణ్, మాజీ కౌన్సిలర్ పెద్దిరెడ్డి జనార్దన్, కేసీఆర్ సేవాదళం అధ్యక్షుడు బుర్ర రాజుగౌడ్, యూత్ నాయకులు మనోజ్ గౌడ్, బుర్ర మహేశ్‌గౌడ్, సెగ్గం శంకర్ పాల్గొన్నారు.

**టేకుమట్లలో..**

టేకుమట్ల : మండలంలోని మందలోరిపల్లిలో మంగళవారం బీఆర్‌ఎస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు ఇంటింటికీ తిరిగి కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డిని గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా రాఘవరెడ్డిపేటకు చెందిన వైఎస్ఆర్‌టీపీ యువజన నాయకుడు గొల్లపల్లి జగదీశ్, బీజేపీ దళిత మోర్చా నాయకుడు మిట్లపల్లి రవీందర్, వెల్లంపల్లి బూత్ అధ్యక్షుడు బొజ్జపల్లి సుధాకర్, గౌడసంఘం మాజీ అధ్యక్షుడు పంజాల కొంరయ్య, నాయకులు రాజేశ్, సురేశ్ బీఆర్‌ఎస్‌లో చేరగా ఎంపీపీ మల్లారెడ్డి వారిని పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే గండ్ర కూతురు ప్రియాంకరెడ్డి, ఎంపీపీ రెడ్డి మల్లారెడ్డి, జడ్పీటీసీ పులి తిరుపతిరెడ్డి, మండలాధ్యక్షుడు రవి, తిరుపతి, నల్ల సునీతరెడ్డి, కట్కూరి నర్సింహారెడ్డి, మధుర, ఆది రఘు, రామారావు, మహిపాల్‌రెడ్డి, వెంటేశ్వర్‌రెడ్డి, మొగిళి, నరేశ్, స్వామి, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

**చిట్యాలలో..**

చిట్యాల : మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో గులాబీ శ్రేణులు ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు. మంగళవారం చైన్‌పాక, వెంచరామి గ్రామాల్లో జడ్పీటీసీ గొర్రె సాగర్, బీఆర్‌ఎస్ మండల ప్రధాన కార్యదర్శి మడికొండ రవీందర్‌రావు సీఎం కేసీఆర్ మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించారు. గండ్ర వెంకటరమణారెడ్డి కారు గుర్తుకే ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. మూడోసారి కేసీఆర్ సీఎంగా బాధ్యతలు చేపట్టేందుకు ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో టౌన్ అధ్యక్షుడు బుర్ర శ్రీధర్ గౌడ్, కొత్తూరి రాజిరెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

**గోరికొత్తపల్లిలో..**

రేగొండ : బీఆర్‌ఎస్ భూపాలపల్లి అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి గెలుపును కోరుతూ మంగళవారం గోరికొత్తపల్లి మండలంలో మండలాధ్యక్షుడు మటిక సంతోష్ ఆధ్వర్యంలో నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. మ్యానిఫెస్టోను ప్రజలకు వివరిస్తూ ఓట్లను అభ్యర్థించారు. ప్రచారంలో ఎంపీటీసీ ఎంఏ హమీద్, రఘుసాల తిరుపతిరావు, వంచనగిరి వీరేశం, నిమ్మల రాజు, నిమ్మల శంకర్, నీలాంబరం, బండి కిరణ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.


**రేగొండలో..**

బీఆర్‌ఎస్ అభివృద్ధి, సంక్షేమ పథకాలే భూపాలపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డిని గెలిపిస్తాయని జిల్లా నాయకుడు మోడెం ఉమేశ్ గౌడ్ అన్నారు. మంగళవారం రావులపల్లెలో టౌన్ అధ్యక్షుడు కోలెపాక భిక్షపతి ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. మైస సుమలత, భిక్షపతి, సామాల పాపిరెడ్డి, గుర్రాల సుమన్‌రెడ్డి, గడ్డం సుధాకర్, మేకల రాజు, కళ్లెం రవి, వారణాసి అజయ్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

**శాయంపేటలో**

శాయంపేట : భూపాలపల్లి నియోజకవర్గం నుంచి మరోసారి ఎమ్మెల్యేగా గండ్ర వెంకటరమణారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని పీఏసీఎస్ వైస్ చైర్మన్ దూదిపాల తిరుపతిరెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని మైలారంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో అరికిల్ల ప్రసాద్, విజయ, అర్జల సునీత సాంబరెడ్డి, రాజిరెడ్డి, బత్తిని తిరుపతి, మసికె సుమన్, నూనె కిరణ్, మోతె సమ్మయ్య, దూదిపాల మోహన్ రెడ్డి, బత్తిని ఐలయ్య, బత్తిని రమేశ్, బొంతల శంకర్, బొంతల రవి, మస్కె భాస్కర్, సంపత్, రామిరెడ్డి, తిరుపతి, రాజ్‌కుమార్, అశోక్ పాల్గొన్నారు.


రేగొండ : గోరికొత్తపల్లిలో శ్రేణుల ప్రచారం


శాయంపేట : మైలారంలో నేతల ప్రచారం

## రెండు నామినేషన్లు దాఖలు

జయశంకర్ భూపాలపల్లి, నవంబర్ 7 (నమస్తే తెలంగాణ) : భూపాలపల్లి నియోజకవర్గ అసెంబ్లీ స్థానానికి మంగళవారం రెండు నామినేషన్లు దాఖలయ్యాయి. స్వతంత్ర అభ్యర్థిగా వావిలాల లక్ష్మణ్, ధర్మ సమాజ్ పార్టీ అభ్యర్థిగా కొత్తూరు రవీందర్ నామినేషన్లు చేశారు. ఇదిలా ఉండగా ఇప్పటి వరకు భూపాలపల్లి అసెంబ్లీ స్థానానికి ఆరు నామినేషన్లు దాఖలయ్యాయి.


ప్రచారంలో గండ్ర జ్యోతితో కుందయ్యపల్లి గ్రామ యువకులు

## కుందయ్యపల్లిలో గండ్ర జ్యోతి ప్రచారం

గణపురం, నవంబర్ 7 : మండలంలోని చెల్పూరు జీపీ పరిధిలోని కుందయ్యపల్లిలో మంగళవారం బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్‌ఎస్ భూపాలపల్లి అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డిని అత్యంత మెజార్టీతో గెలిపించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు, మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించారు. ప్రచారంలో ఆమెతో పాటు యాసం హరిప్రసాద్, దొంగ నవీన్‌రెడ్డి, దొంగల మహిపాల్, గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.


పార్టీలో చేరిన వారితో గండ్ర గౌతంరెడ్డి

## బీఆర్‌ఎస్‌కు ప్రజలే బలం.. బలగం

**అభివృద్ధికి ఆకర్షితులై పార్టీలో చేరికలు**

**రాష్ట్ర యూత్ నాయకుడు గౌతంరెడ్డి**

కృష్ణకాలనీ, నవంబర్ 7 : బీఆర్‌ఎస్ పార్టీకి ప్రజలే బలం.. బలగమని రాష్ట్ర యూత్ నాయకుడు గండ్ర గౌతంరెడ్డి అన్నారు. భూపాలపల్లి మున్సిపాలిటీ 13వ వార్డు జోరువాడలోని కాంగ్రెస్, బీజేపీకి చెందిన పుట్ట సాగర్, జోరు వేణు, పుట్ట రమేశ్, జోరు సురేశ్, ఎండీ చాంద్, అఫ్రోజ్, వట్టెపల్లి సుమిత్ర, ఎండీ అజ్మత్, జోరు స్వప్నతో పాటు 50 మంది మహిళా, యూత్ నాయకులు మంగళవారం స్థానిక కౌన్సిలర్ మంగళపెల్లి తిరుపతి ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్‌లో చేరగా, వారికి గౌతంరెడ్డి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పలు పార్టీలకు చెందిన నాయకులు బీఆర్‌ఎస్‌లో చేరుతున్నారన్నారని, వారిని కంటికి రెప్పలా కాపాడుకుంటామన్నారు. ప్రజలు ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి గెలుపును కోరుకుంటున్నారన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ సెగ్గం వెంకటరాణీ సిద్ధు, వైస్ చైర్మన్ కొత్త హరిబాబు, పీఏసీఎస్ చైర్మన్ మేకల సంపత్ కుమార్, గండి శ్రీనివాస్ గౌడ్, మోకిడి అశోక్, బండారి రవి, మామిడి కుమార్, బేతు రమేశ్, పోలవేణి అశోక్, గండి సంతోష్, జోరు ఈశ్వర్, మహేందర్, రాజ్ కుమార్, బిళ్ల అశోక్ రెడ్డి, దేవనవేణి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

**చెల్పూర్ గ్రామ అధ్యక్షుడిగా శ్రీనివాస్**

గణపురం : మండలంలోని చెల్పూర్ గ్రామ బీఆర్‌ఎస్ అధ్యక్షుడిగా అల్లూరి చిన్న శ్రీనివాస్‌ను, గణపురం మండల ప్రధాన కార్యదర్శిగా పొన్నం రమేశ్‌ను నియమించారు. ఈ మేరకు రాష్ట్ర యూత్ నాయకుడు గండ్ర గౌతంరెడ్డి నియామక పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో గొట్టెముక్కుల కేశవరావు, మోతే కరుణాకర్‌రెడ్డి, నడిపెల్లి మధుసూదన్‌రావు, పోలుసానీ లక్ష్మీనరసింహారావు, పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి, చెన్నూరి రమాదేవీ మధుకర్ తదితరులు పాల్గొన్నారు.